ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, డిసెంబర్ 9: ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె అన్ని మండలాల అధికారులు, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ప్రగతి పాలనలో భాగంగా గ్రామాల్లో 3,60,205, మున్సిపాలిటీల్లో 71,626 మంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇండ్ల ఇన్‌స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుదారులు బీపీఎల్ వర్గానికి చెందని వారై ఉండాలని, ప్రస్తుత నివాసం, కులం, చిరునామా వంటి వివరాలు సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రీవెన్స్ ఫిర్యాదులు పరిష్కరించాలి

గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌డేలో పాల్గొని బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని సంబంధింత అధికారులకు అందించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఆర్వో అమరేందర్, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అగ్రి డాక్టర్స్ కార్యవర్గం ఎన్నిక

అగ్రి డాక్టర్స్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

నల్లగొండ, డిసెంబర్ 9: తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దేవరకొండ అగ్రికల్చర్ ఆఫీసర్ రవికుమార్ ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా సైదానాయక్, ట్రెజరర్‌గా కీర్తి ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌తో పాటు ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

108 వాహనం ప్రారంభం

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న వైద్యాధికారి సుచరిత

వేములపల్లి, డిసెంబర్ 9: మండలానికి కేటాయించిన 108 వాహనాన్ని సోమవారం మండల వైద్యాధికారి సుచరిత జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మధు, ఈఎంటీ సైదులు, డ్రైవర్ సోమయ్య, నాయకులు పుట్టల కృపయ్య, రేగట్టె రవీందర్‌రెడ్డి, రావు ఎల్లారెడ్డి, బొంగరాల వినోద్, కవిత, శైలజ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి రవీంద్రకుమార్ సంతాపం

మాల్, డిసెంబర్9: చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాచమల్ల వెంకటరమణ ఆనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సోమవారం ఆయన ఇంటికి వెళ్లి వెంకటరమణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కొండూరి శ్రీదేవీశ్రీనివాస్, నాయకులు గ్యార పోషయ్య, జంగయ్య గౌడ్, జిట్ట జగన్ ఉన్నారు.

ఆర్థిక సాయం

మునుగోడు : మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కమల్ల మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మధు మండల కేంద్రంలో బైక్ మెకానిక్‌గా పని చేసేవాడు. విషయం తెలుసుకున్న బైక్ మెకానిక్‌లు సోమవారం గ్రామానికి వెళ్లి అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అసోసియేషన్ తరుపున రూ.41వేలను మధు కుటుంబ సభ్యులకు అం దించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్షయింటు అయిన తడకమళ్ళ పుష్ప భర్త సోమయ్య, వయసు 49 సం. వృత్తి:గృహిణి, నివాసం ఇంటి నం.3-2-83, నెహ్రూ గంజి, నల్లగొండ పట్టణం & జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా నేను కొనుగోలు చేసినటువంటి ఇంటి యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.27088/2019, Dated:24-12-2019, SRO-Nalgonda, ద్వారా సంక్రమించినవి. ఇట్టి దస్తావేజు తడకమళ్ళ సోమయ్య గారి నుండి కొనుగోలు చేసినటువంటిది. ఇట్టి ఇల్లు తడకమళ్ళ సోమయ్య గారికి పార్టిషన్ డీడ్ నం.903/2000 ద్వారా సంక్రమించినది. సదరు పార్టిషన్ తడకమళ్ళ చంద్రయ్య, తండ్రి గారి మరణాంతరము, అతని భార్యయగు శ్రీమతి తడకమళ్ళ అనసూర్య, తడకమళ్ళ సోమయ్య, తడకమళ్ళ హరినాథ్ మరియు తడకమళ్ళ వెంకటేశ్వర్లు గార్ల మధ్య బాగ పంపిణీ (through partition deed No.903/2000) ద్వారా జరిగినది. ఇట్టి బాగ పంపిణీలో శ్రీమతి తడకమళ్ళ అనసూర్య గారి పేరున యున్న మళిగా ఎరి మొదటి కుమారుడైన తడకమళ్ళ సోమయ్య గారికి వచ్చినది. దాని యొక్క వివరములు ఇంటి నం. New 3-2-80, (Old 3-2-83.), విస్తీర్ణం:50. 82 చదరపు గజములు=42. 48 చదరపు. మీటర్లు నెహ్రూ గంజి, నల్లగొండ పట్టణం - జిల్లా, సదరు ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం:లింగమ్మ గారి మల్లి, దక్షిణం: రతన్‌లాల్ గారి మల్లి, తూర్పు: రోడ్డు, పడమర: సూరంపల్లి రాజీ గారి ఇల్లు, ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- పాంపాటి చంద్రయ్య, అడ్వకేట్,
ఇంటి నం.6-7-490/1, రవీంద్రనగర్,
నల్లగొండ పట్టణం మరియు జిల్లా
తెలంగాణ రాష్ట్రం
సెల్:9440510166.
నల్లగొండ
తేది:09-12-2024

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్

సవరణ

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, 08-12-2024 (ఆదివారం) నాడు ప్రచురితమైన బంగారు ఆభరణముల వేలం తేదికి సంబంధించిన తేది: 22-12-2024 బదులుగా తేది: 27-12-2024 గా గమనించగలరు.
తేది:09-12-2024 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రేవంత్‌రెడ్డి పాలనకు త్వరలోనే చరమగీతం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

తెలంగాణతల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్, డిసెంబర్ 9 : సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ మెప్పు కోసం తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చి అవమానించడం దుర్మార్గపు చర్య అని, రేవంత్‌రెడ్డి దుష్ట పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చడాన్ని నిరసిస్తూ సోమవారం నకిరేకల్‌లో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి ఆయన క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది మేధావులు కలిసి ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా తెలంగాణ తల్లికి ఒక రూపాన్ని ఇచ్చి విగ్రహాన్ని ఏర్పాటుచేశారని, కాంగ్రెస్ పాలకులు నేడు తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయడమే అన్నారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత సచివాలంలో ప్రస్తుతం పెట్టిన విగ్రహాన్ని తొలగించి నిజమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజాపాలన విజయోత్సవాల పేరిట ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేస్తున్నదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకే కాదు ఎక్కడికైనా వస్తారని, కానీ ముందుగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎదుర్కోవాలని రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. సంవత్సరకాలంగా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం, తమ ఆవేదన తెలుపుకునేందుకు వెళ్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శాసనసభ్యులను అసెంబ్లీకి రానియ్యకుండా గేటు బయటనే అడ్డుకోవడం, అరెస్టు చేయడం వంటివి ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా.. అరెస్టు చేసినా ప్రజల తరపున బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీలు మాద ధనలక్ష్మీనరేశ్, తరాల బలరాం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సోమ యాదగిరి, పార్టీ నకిరేకల్ అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, కౌన్సిలర్ పల్లె విజయ్, మాజీ ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, నాయకులు ప్రభాకర్‌రావు, నోముల కేశవరాజు, పేర్ల కృష్ణకాంత్, గొర్ల వీరయ్య, గుండగోని జంగయ్య పాల్గొన్నారు.

దేవరకొండ : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 9 : రాష్ట్ర సెక్రటేరియట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పిలుపు మేరకు సోమవారం దేవరకొండ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నీలా రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమేశ్‌నాయక్, పల్లా లోహిత్‌రెడ్డి, బాబా, మధు, చంద్రమౌళి, యేసోబు, నల్లగాసు సత్యనారాయణ, జయలక్ష్మి, జానిబాబా, సతీశ్, నాగార్జున వెంకటేశ్, రాజేశ్, నజీర్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి అనిత

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 9 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి అనిత సూచించారు. దేవరకొండ కోర్టు ఆవరణలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి హరీశ్ బాబు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.చెన్నయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శౌకత్‌అలీ, సీనియర్ న్యాయవాది గౌరీశంకర్, ఏజీపీ రమాశంకర్, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండ


హతీరాం కుటుంబానికి బీమా చెక్కు అందిస్తున్న నాయకులు

అడవిదేవులపల్లి, డిసెంబర్ 9: బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని నాయకులు అన్నారు. మండలంలోని ఉల్సాయిపాలెం పరిధిలోని బంగారుగడ్డకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కేతావత్ హతీరాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడి కుటుంబానికి పార్టీ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును సోమవారం పార్టీ నాయకులు అందించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, నాయకులు ఆంగోతు లలితాహతీరాంనాయక్, ధనావత్ లచ్చీరాంనాయక్, ఫకీరానాయక్, స్వామినాయక్, లక్పతినాయక్, లావూడి జానునాయక్, షేక్ ఫయాజ్ పాల్గొన్నారు.

సాగర్ డ్యాం ఎస్‌పీఎఫ్ ఆర్ఐగా శ్రీనివాస్

బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్

నందికొండ, డిసెంబర్ 9 : నాగార్జునసాగర్ డ్యాం ఎస్‌పీఎఫ్ ఆర్ఐగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆర్‌బీఐ నుంచి బదిలీపై సాగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ డ్యాం భద్రతకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం సిబ్బంది ఆర్ ఐను శాలువాలతో సన్మానించారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

త్రిపురారం, డిసెంబర్ 9: మండలంలోని కామారెడ్డిగూడెం, కంపాలపల్లి, కొణతాలపల్లి, బృందావనపురం, అన్నారం, దుగ్గెపల్లి, మునగబాయిగూడెం, పూసలపాడు, లక్ష్మీపురం గాప్రూలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్న 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ బాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కామారెడ్డిగూడెం సబ్ స్టేషన్‌లో మంగళవారం మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జాబితాలో తప్పుడు ఓట్లను తొలగించాలి

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 9: నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో తప్పుడు ఓటర్లు ఉన్నారని, వారి పేర్లను తొలగించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ నాయకులు సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకురాలు నాగమణి మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, డిగ్రీ కళాశాలల, సాంకేతిక విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారి సర్వీస్ సర్టిఫికెట్‌ను ఉన్నతాధికారులు ధ్రువీకరించాల్సి ఉన్నా అలా చేయకుండానే వారి దరఖాస్తులను ఆమోదించారని పేర్కొన్నారు. వారి దరఖాస్తులను తిరిగి పరిశీలించి అర్హత లేని వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలని కోరారు. ఆమె వెంట శ్రీనివాస్‌రెడ్డి, జయరాజు, సాజిద్‌అలీ, రజియా ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు

ఎంఈఓకు సమ్మె నోటీసు అందిస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

చందంపేట, డిసెంబర్ 9 : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సర్వ శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం కొనసాగింది. అనంతరం ఉద్యోగులు ఎంఈఓ చందర్‌నాయక్‌కు సమ్మె నోటీసు అందించారు. కార్యక్రమంలో కస్తూర్బా, ఎమ్మార్సీ సిబ్బంది, ఎస్‌వో, సీఆర్‌టీలు, యూటీఎఫ్, పీఆర్టీయూ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి : ఎంఈఓ

నకిరేకల్, డిసెంబర్ 9 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ ఎం.నాగయ్య అన్నారు. సోమవారం మండలంలోని తాటికల్లు జడ్పీహెచ్ఎస్ ఆరో తరగతి విద్యార్థులు చీమ ఉడుత పాత్రలతో విభిన్న కోణాల్లో ఇరవై కథలను రాయగా, ఆ పుస్తకాన్ని ఎంఈఓ ఆవిష్కరించారు.

ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వినతి

వైద్యాధికారికి వినతిపత్రం అందిస్తున్న ఆశ కార్యకర్తలు

చిట్యాల, డిసెంబర్ 9 : ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, వారి పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం వైద్యాధికారులు సత్యనరేశ్, ఈసం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పల్స్ పోలియో, ఎల్‌సీడీసీ సర్వే బిల్లులను మంజూరు చేయాలన్నారు. వారికి రూ.18వేల వేతనం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు జయమ్మ, పోషబోయిన సైదమ్మ, పుష్పలత, భాగ్యమ్మ, లక్ష్మి, రేణుక, నీరజ, జయ, పద్మ, లత పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

రామగిరి, డిసెంబర్9 : రామానుజన్ మ్యాథ్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్-2024 పరీక్షలో జిల్లా కేంద్రంలోని ఏకలవ్య విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో పాఠశాలకు చెందిన పదో తరగతికి చెందిన జె.సంజన్‌శ్రీబన్సాల్ ప్రథమ, శివసాయి రెండో స్థానంలో, 9వ తరగతిలో బి.రిచిత రెండో స్థానంలో, 8వ తరగతిలో జె. జిగ్నేశ్‌శ్రీబన్సాల్ ప్రథమ, 7వ తరగతిలో ఎం. శ్రీహర్షి మూడో ర్యాంక్, 5వ తరగతిలో పి.రిత్విక్ ప్రథమ, 4వ తరగతిలో ఆర్.రుగ్వేద్ ప్రథమ, సీహెచ్ ఆరుశ్‌సాయి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, డైరెక్టర్ మారం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

పేదలకు అన్నదానం

నార్కట్‌పల్లి, డిసెబంర్ 9 : మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ప్రజ్ఞాపురం భారతమ్మ జ్ఞాపకార్థం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ప్రజ్ఞాపురం కోటయ్య, రామకృష్ణ, సత్తి పాల్గొన్నారు.

శ్రీ యల్లమ్మ అమ్మవారి దేవస్థానము
దేవాదాయ - ధర్మాదాయ శాఖ
గ్రా॥ దర్వేశిపురం (పర్వతగిరి), మం॥కనగల్, జి॥నల్లగొండ.

టెండర్ కం-బహిరంగ వేలము ప్రకటన తేది:05.12.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము వద్ద తేది:16-12-2024 సోమవారం రోజున మ॥గం॥1-00లకు నుండి ఈ క్రింద పేర్కొనబడిన వేలములు 2025-2026 (1) సం॥నకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండరు కం-బహిరంగ వేలములు జరుపబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసిందిగా కోరనైనది.

క్ర. సం	వేలము విపరములు	కాల పరిమితి 1 సం॥	డిపాజిట్ డబ్బు	టెండర్ షెడ్యూల్ ధర	రిమార్క్స్
1	కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	10,00,000-00	2000-00	ఏదేని జాతీయ బ్యాంకులో NGB నల్లగొండ ( ) బ్రాంచు నందు చెల్లుబాటు అవునట్లు డి.డి. తీయవలెను.
2	గాజులు & కిరాణం మానిటర్ షాపు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	1,00,000-00	1000-00	
3	మిఠాయి అమ్మకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	50,000-00	1000-00	

నోటు: డిపాజిట్ డి.డి.లు మాత్రమే స్వీకరించబడును. డి.డి.లు E.O. Sri Yellamma Temple, Dharveshpuram పేరుమీద తీయవలెను.

శ్రీమతి అన్నెపర్తి సులోచన, సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, నల్లగొండ
గ్రామ పెద్దలు
జల్లపల్లి జయరామయ్య, కార్యనిర్వహణాధికారి, సెల్: 99519 99438

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9000010884, 9949609848

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లక్షిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

- పెండింగ్ బిల్లుల కోసం పోరుబాట పట్టిన మాజీ సర్పంచులు
- అసెంబ్లీకి ముట్టడికి వెళ్లకుండా అదుపులోకి

మిర్యాలగూడ రూరల్ : తమను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ సర్పంచులు

నల్లగొండ సిటీ, డిసెంబరు 9: ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న కనగల్ మండలానికి చెందిన మాజీ సర్పంచులను మర్రిగూడ బైపాస్ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి కనగల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అయితగోని యాదయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి అప్పులు చేసి మరీ పనులు చేపట్టినట్లు చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపుతో బిల్లులు మంజూరు చేయకపోవడంతో అప్పులు పెరిగి ఆత్మహత్య చేసుకోవాల్సి పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుల మంజూరు కోసం హైదరాబాద్ వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అరెస్ట్ అయిన వారిలో కడారి కృష్ణయ్య, కారింగు జానయ్య, ఔరేసి క్రాంతి, శ్రీనివాస్, కన్నెబోయిన సతీశ్, చెనగోని అంజమ్మా రామచంద్రం, చింతల యాదగిరి, వంగాల కళావతీ భాస్కర్‌రెడ్డి, ఆదిమల్ల లింగయ్య ఉన్నారు.

- చిట్యాల : మండలంలోని బీఆర్ఎస్ సర్పంచులను పోలీసులు అరెస్టు చేశారు. పలు గ్రామాల సర్పంచులతో పాటు చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి సైతం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.
- కట్టంగూర్ : మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో పనస సైదులు, వడ్డె సైదిరెడ్డి, బోడ యాదగిరి, రెడ్డిపల్లి మనోహర్, కన్నయ్య ఉన్నారు.
- త్రిపురారం : మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్నవారిలో మాజీ సర్పంచులు సుశీల్‌నాయక్, కలకొండ వెంకటమ్మాసైదయ్య, బాత్తి పద్మాశ్రీనివాస్, హన్మంతునాయక్ ఉన్నారు.
- నాంపల్లి : మండలానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచులు సపావత్ సర్దార్‌నాయక్, జెల్లెల సైదులు, బుషిపాక నాగేశ్‌తో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.
- మర్రిగూడ : మాజీ సర్పంచుటు నల్ల యాదయ్య, కుంభం మాధవరెడ్డితో పాటు పలువురు సర్పంచులను పోలీసులు అ